క్లుప్తంగా

మెదక్ పట్టణ సీఐగా సంజయ్


సంజయ్, సీఐ

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ పట్టణ నూతన సీఐగా సంజయ్ బాధ్యతలను స్వీకరించారు. పట్టణ సీఐగా ఆదివారం ఆయన విధుల్లో నిమగ్నమయ్యారు. సిద్దిపేట సీసీఎస్‌లో విధులు నిర్వర్తించిన సంజయ్ పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలతో స్నేహపూర్వకం మెలిగి తన బాధ్యతలను సక్రమంగా చేపడుతానన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక


నూతన కార్యవర్గం

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు ఆదివారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా టంకరి అశోక్, ఉపాధ్యక్షుడిగా కుందెన శ్రీకాంత్, కార్యదర్శులుగా కుందెన నరేందర్, నిమ్మల సాయికుమార్, కోశాధికారిగా బైరం నాగప్రశాంత్, గావు కృష్ణను ఎన్నుకున్నారు. ఆర్గనైజర్లుగా బైరం గిరి, ఉట్ల బాబు, సలహాదారులుగా కాశీనాథ్, బాబు, మనోజ్, స్వామి, వేణు, డైరెక్టర్లుగా గావు సురేందర్, ఒద్ది స్వామి, బైరం రమేశ్, కుదెన అశోక్, శ్రీను, శ్యాం, గోపాల్, ఎల్లంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులతో పాటు కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలో డ్రైనేజీ పనులను ఎంపీపీ చింత స్వప్న, టేక్మాల్ సర్పంచ్ నాయికోటి సుప్రజా భాస్కర్‌లతో కలిసి ఆదివారం ప్రారంభించారు. మండల కేంద్రం టేక్మాల్‌లో ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్. వాణి తన జనరల్ ఫండ్స్ రూ. 2లక్షలు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మజహర్ రూ.1లక్షతో హనుమాన్ మందిరము నుంచి శహదాల్లా దర్గా వరకు డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ సహకరించాలని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ మాజర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ రమేశ్, మాజీ కోఆప్షన్ మెంబర్ సలీమ్, మాజీ సర్పంచ్ పాపయ్య, గ్రామ పంచాయతీ మెంబర్స్ బాలకష్ణ, భక్తుల కిషోర్, భూమగౌడ్, వసీం, నాయకులు సుధాకర్, కేశిరెడ్డి, రవీందర్, మెరు గురాములు, ఆశీలి విద్యాసాగర్, అనిల్, అంబేస్, చాకలి ప్రవీణ్, దండు కాంతం తదితరులు పాల్గొన్నారు.

కూచారంలో స్వచ్ఛభారత్


శ్రమదానం చేస్తున్న యువకులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో డంప్‌యార్డ్ వద్ద చెట్లకు పాదులను శుభ్రం చేసి, చెట్ల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం చెత్త, చెదారాన్ని డంప్‌యార్డ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, పిల్లలు పాల్గొన్నారు.

శివప్రసాద్‌కు నంది పురస్కారం


శివప్రసాద్‌కు నంది పురస్కారం అందిస్తున్న నిర్వాహకులు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రానికి చెందిన రావికోటి మఠం శివప్రసాద్‌కు తెలుగు వెలుగు ఉగాది మహానంది పురస్కారాన్ని ఆదివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో నిర్వహించిన కార్యక్రమంలో అందించారు. అర్చక పురోహిత రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు ఈ పురస్కారం అందించారు. ఈ పురస్కారం ఈసారి శివప్రసాద్‌కు అందించడం అభినందనీయమని స్థానిక అర్చక పురోహితులు సంగమేశ్వర పంతులు, సంతోష్ పంతులు అన్నారు.

దుర్వాసనతో ఇబ్బందులు


రోడ్డు పక్కన వేసిన కోళ్ల వ్యర్థాలు

శివ్వంపేట(నర్సాపూర్): రోడ్డు పక్కన కోళ్ల వ్యర్థాలు వేయడం వల్ల దుర్వాసనతో రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తూప్రాన్ – నర్సాపూర్ హైవే శివ్వంపేట రాజన్న వాగు సమీపంలో రోడ్డు పక్కన కాల్వర్టుపై కోళ్ల వ్యర్థాలను చికెన్ వ్యాపారులు నిత్యం వేస్తున్నారు. దీంతో దుర్వాసనతో అటువైపు నుంచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వ్యర్థాలను తినేందుకు ఊర కుక్కలు రోడ్డుపై గుమికూడుతుండడంతో పలుమార్లు వాహన ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. కోళ్ల వ్యర్థాలకు అలవాటు పడిన ఊర కుక్కలు మనుషులపై దాడి చేసిన సంఘటనలు సైతం చోటు చేసుకున్నాయి. దుర్వాసన మూలంగా సమీప రైతులు పొలాల్లోకి వెళ్లలేకపోతున్నారు. వ్యర్థాలను రోడ్డు పక్కన వేయకూడదని పలుమార్లు చికెన్ వ్యాపారులకు రైతులు చెప్పినా.. వినిపించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, కోళ్ల వ్యర్థాలు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. ఈ విషయం గురించి ఎంపీడీఓ నవీన్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, నిబంధనలకు విరుద్ధంగా జన సంచారం, రోడ్డుకు ఇరువైపులా వ్యర్థాలును వేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

చర్యలు తీసుకుంటాం



నిబంధనలకు విరుద్ధంగా కోళ్ల వ్యర్థాలు ఇష్టారాజ్యంగా జ నసంచారం, రోడ్డుకు ఇరువైపులా వేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం. వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయకూడదని గతంలోనే వ్యాపారులకు నోటీసులు జారీ చేశాం. నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటాం.

– నవీన్‌కుమార్, ఎంపీడీఓ

పొలాలకు వెళ్లలేకపోతున్నాం



కోళ్ల వ్యర్థాల వల్ల వస్తున్న దుర్వాసన రావడంతో పొలాల వద్దకు వెళ్లలేకపోతున్నాం. పలుమార్లు చికెన్ దుకాణదారులు, అధికారులకు చెప్పినా మార్పులేదు. కుక్కలు స్వైర విహారం చేస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం.

– వీరయ్య, రైతు, శివ్వంపేట

పండగలను శాంతియుతంగా జరుపుకోవాలి


రేగోడ్(మెదక్(మెదక్): మాట్లాడుతున్న సీఐ జార్జి


రామాయంపేట(మెదక్): మాట్లాడుతున్న సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

రేగోడ్(మెదక్(మెదక్): పండగలను శాంతియుతంగా జరుపుకోవాలని అల్లాదుర్గం సీఐ జార్జి అన్నారు. మండల కేంద్రం రేగోడ్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండగల వేళ ఎవరైనా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పెద్దశంకరంపేట ఎస్‌ఐ బాల్‌రాజ్, ఏఎస్‌ఐ మల్లయ్య, ఎంపీటీసీ నర్సింలు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్యాంరావ్ కులకర్ణి, కోఆప్షన్ మాజీ సభ్యుడు మొహిజొద్దీన్, నాయకుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కౌల్దారం(నర్సాపూర్): పండగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మెదక్ రూరల్ సీఐ విజయ్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. హనుమాన్ శోభాయాత్రతో పాటు రంజాన్ పండగలు ఉండడం వల్ల ఇరు వర్గాల ప్రజలు శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలన్నారు. పుకార్లను నమ్మకుండా అసాంఘిక చర్యలకు పాల్పడరాదన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాజాగౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశంగౌడ్, వెంకటిగౌడ్, మాల్‌సాబ్,


కౌల్దారం(నర్సాపూర్): మాట్లాడుతున్న సీఐ

అక్రమ్, సాజీద్‌ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): అన్ని మతాలకు సంబంధించిన పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో సీఐ మాట్లాడుతూ... పండుగల సందర్భంగా ఎదుటివారికి ఇబ్బందులు కలిగించొద్దని, అందరూ పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. ఎస్‌ఐ రంజిత్ మాట్లాడుతూ.. హనుమాన్ జయంతి, రంజాన్ సందర్భంగా శాంతిభద్రతల విషయమై ప్రతీ ఒక్కరూ తమకు సహకరించాలని వివరించారు. కార్యక్రమంలో పలు మతాలకు చెందిన పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి


శివ్వంపేట(నర్సాపూర్): సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎంఈఓ బుచ్చనాయక్

శివ్వంపేట(నర్సాపూర్): నేటి నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 508 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వివిధ సెంటర్లలో ఏర్పాట్లు చేశారు. శివ్వంపేట, గోమారం, దొంతి, చండి ఉన్నత పాఠశాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ బుచ్చనాయక్ తెలిపారు. నాల్గురు చీఫ్ సూపరిండెంటెంట్లు, 32 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు చెప్పారు. విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షల నిర్వహణపై సిబ్బందితో సమావేశం నిర్వహించి, ఎంఈఓ పలు సూచనలు చేశారు.

రేగోడ్(మెదక్): మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో ఈనెల 3 నుంచి 13 వరకు జరుగనున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇన్‌చార్జ్ ఎంఈఓ బుచ్చానాయక్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. రేగోడ్ మోడల్ స్కూల్‌లో 100 మంది విద్యార్థులు, ఉన్నత పాఠశాలలో 21, గజ్వాడలో 7, టి.లింగంపల్లిలో 9, జగిర్యాలలో 9, స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 38 మంది చొప్పున విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని చెప్పారు. ఉదయం 9–30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 – 30 నిమిషాల వరకు పరీక్షలు ఉంటాయన్నారు. ఈ పరీక్షలకు ఒక ఛీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంటల్ అధికారి, పది మంది ఇన్విజిలెటర్లను నియామకం చేసినట్లు చెప్పారు.

పెద్దశంకరంపేట(మెదక్): పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఇన్‌చార్జ్ ఎంఈఓ బుచ్చనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దశంకరంపేటలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఇంటిపన్నులు చెల్లించిన వారికి రాయితీ


మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): ప్రభుత్వ ఆదేశాల మేరకు సకాలంలో నల్లా బిల్లులు, ఇంటిపన్నులు చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ ఇస్తున్నామని స్థానిక మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాటాడుతూ.. ఏప్రిల్ 30లోపు చెల్లించినవారికి మాత్రమే ఈ రాయితీ వర్తిసుందన్నారు. ప్రస్తుతం బిల్లుల వసూలు కార్యక్రమం కొనసాగుతుందని, దీనిని వేగవంతం చేస్తామన్నారు. ఈరాయితీ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ సూచించారు.

రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి


దీక్ష చేస్తున్న అఖిలపక్షం ప్రతినిధులు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష ఆదివారం నాటికి ఏడో రోజుకు చేరుకుంది. రెవెన్యూ డివిజన్ ప్రకటించే వరకు తాము విశ్రమించమని, ఆందోళన ఉధృతం చేస్తామని వారు ప్రకటించారు. ఈవిషయమై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని లయన్స్‌క్లబ్ ప్రతినిధి దామోదర్‌రావు, దోమకొండ యాదగిరి డిమాండ్ చేశారు. యువజన సంఘాలు, కులసంఘాల ప్రతినిధులు వారి దీక్షకు మద్దతు తెలిపాయి.

కొనసాగుతున్న కోదండ రాముడి ఉత్సవాలు


కొడిపల్లి(నర్సాపూర్): సీతారామచంద్రస్వామి పల్లకీసేవలో భక్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన పురాతన కోదండరామస్వామి ఉత్సవాలు కనుల పండవగా కొనసాగుతున్నాయి. ప్రతీ ఏటా శ్రీ రామనవమి రోజున సీతారామ కల్యాణం అనంతరం వారం రోజుల పాటు ఉత్సవాలు చేశారు. అందులో భాగంగా ఆదివారం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పల్లకి సేవ ఊరేగుంపు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

ఘనంగా శ్రీరామ పట్టాభిషేకం

కొడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కొడిపల్లిలోని శ్రీఅభయ సీతారామాలయంలో 30వ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం చివరిరోజు సీతారామచంద్రస్వామి సామ్రాజ్య పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఫణీంద్రశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టాభిషేకం చేశారు. అనంతరం ఆలయం వద్ద బలిప్రదానం, మహాపూర్ణాహుతి తదితర కార్యక్రమాలతో పాటు అన్నదానం చేశారు. శనివారం రాత్రి గ్రామంలో పల్లకీ సేవ నిర్వహించారు. పల్లకిలో సీతారామచంద్రస్వామి, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి ఉత్సవాలను ఏర్పాటు చేసి, గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ మాజీ ఎంపీపీ పద్మనర్సింహరెడ్డి, గ్రామస్తులు డాక్టర్ పురుషోత్తం, సత్యనారాయణ, మోతిలాల్‌గౌడ్ చంద్రం, ఎల్లం, జగన్, నరేందర్, పద్మదుర్గయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మ ఆలయ ఐదవ వార్షికోత్సవం

హాజరైన ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి


పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి

మెదక్ రూరల్: హవేళిఘనాపూర్ మండలంలోని రాజ్‌పేటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఆలయ ఐదవ వార్షిక మహోత్సవం(సిద్దోహం) ఆదివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖండ దీపారాధన, గణపతి పూజ, అభిషేకం, అమ్మవారి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు చేశారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గౌడ సంఘం పెద్దలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసరెడ్డి

రామాయంపేట(మెదక్): రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆపార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం రాత్రి నార్సింగి మండల కేంద్రంలో నిర్వహించిన ఆత్మగౌరవ యాత్రలో పాల్గొన్న ఆయన పట్టణంలోని ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల గురించి వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల బాధలు తీరుతాయని, రైతులను ఇబ్బందులపాలు చేస్తున్న ధరణి పోర్టల్ రద్దు చేయడంతో పాటు సొంత ఇల్లు నిర్మించుకునే వారికి రూ. ఐదు లక్షలు ఇస్తామన్నారు. తాము అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఎకరానికి రూ. 15 వేలు పెట్టుబడి సాయం అందజేస్తామని శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గోవర్ధన్, జిల్లా నాయకులు గొండస్వామి, ఆకుల శ్రీనివాసగౌడ్ ఉపసర్పంచ్ కేశవులు, పార్టీ పట్టణాధ్యక్షుడు రవీందర్, మైనారిటీ మండలాధ్యక్షుడు రఫీక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వామి, నాయకులు సుధాకర్, ఎల్లం పాల్గొన్నారు.

అంబేడ్కర్ భవనం మంజూరు చేయాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ్

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో అంబేడ్కర్ భవనం మంజూరు చేయాలనే డిమాండ్‌తో ఏప్రిల్ 16 నుంచి మండల కేంద్రంలో రిలే దీక్షలు నిర్వహించనున్నట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరు సంజీవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని కుల సంఘాలకు సంఘం భవనాలు మంజూరు చేయాలని సీఎం ప్రకటించినా, నిజాంపేటలో ఎంతమాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయమై మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి పలుమార్లు వినతిపత్రాలు అందజేశామని, స్థలం సిద్ధంగా ఉన్నా భవనం ఎందుకు మంజూరు చేయడంలేదని ప్రశ్నించారు. బచ్చురాజ్‌పల్లిలో సంఘం భవనం పిల్లర్ల స్థాయిలోనే నిలిచిపోయిందని పేర్కొన్నారు. నిజాంపేటకు కొత్త భవనంతో పాటు బచ్చురాజ్‌పల్లిలో అసంపూర్తిగా నిలిచిన భవన నిర్మాణాన్ని పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు.

నల్లపోచమ్మ ఆలయంలో భక్తుల పూజలు


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కొడిపల్లి(నర్సాపూర్): మండలం తునికి నల్లపోచమ్మదేవి ఆలయంలో ఆదివారం డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో భక్తుల రద్దీ నెలకొంది. ఆలయానికి వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శివ్వప్ప, రాజేష్ అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. డప్పు చప్పుళ్ల శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. పలువురు భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించడంతో పాటు వాహనాలకు పూజలు చేయించుకున్నారు. భక్తులకు మంచి నీరు, వసతితో పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, ఇతర సిబ్బంది పర్యవేక్షించారు.

స్వాగతసభ కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్‌రూరల్: హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఈనెల 4న జరగనున్న స్వాగత సభకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్‌లు వేర్వేరుగా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. 125 అడుగుల డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహ ప్రారంభోత్సవం, నూతన సచివాలయానికి డాక్టర్ అంబేడ్కర్ పేరు పెట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో ఆయా సంఘాల నాయకులు బైరం శివకుమార్, చిప్పల యాదగిరి, ఏగొండస్వామి పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మరల్చేందుకే ఆరోపణలు


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

చేగుంట(తూప్రాన్): ప్రజల దృష్టిని మరల్చేందుకే ప్రధాని డిగ్రీపై మాట్లాడుతున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు భూపాల్ అన్నారు. ఆదివారం చేగుంటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ, బీఆర్‌ఎస్ కార్యాలయానికి 75 కోట్ల ముడుపులు అందించిన అంశాలు బయటకు వస్తుండటంతో మంత్రి కేటీఆర్, ఎమెల్సీ కవిత, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ప్రధాని డిగ్రీ అంశాన్ని మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ప్రధానిపై ఎవరు ఎంత మాట్లాడినా.. నిజం ఎన్నటికీ అబద్ధం కాలేదన్నారు. బీఆర్‌ఎస్ ప్రజాధరణ కోల్పోతుందనే భయంతో నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నీ గమనిస్తున్న ప్రజలు తగిన సమయంలో స్పందిస్తారన్నారు. సమావేశంలో బీజేపీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణేశ్, మాజీ సర్పంచ్‌లు బాల్‌చందర్, నాగభూషణం, నాయకులు హరిశంకర్, రైతు సంఘం నాయకులు రఘుపతి, సాయిరాజ్ తదితరులు ఉన్నారు.

మత్స్యకారులకు వృత్తినైపుణ్య పరీక్షలు


వృత్తినైపుణ్య పరీక్షల్లో భాగంగా ఈత కొడుతున్న దృశ్యం

నర్సాపూర్‌రూరల్: మండలంలోని కాజిపేట చెరువులో మత్స్యశాఖ అధికారులు గంగపుత్ర మత్స్యకారులకు వృత్తినైపుణ్య పరీక్ష నిర్వహించారు. ఆదివారం ఏడీ రజిని ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గోమారం, దొంతి, పిల్లుట్ల, శివ్వంపేట, వెల్దుర్తి, కాజిపేట గ్రామాలకు చెందిన మత్స్యకారులకు చెరువులో చేపలు పట్టేందుకు వల వేయడం, ఈత కొట్టడం తదితర వృత్తినైపుణ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మత్స్య సహకార సఘం సభ్యులు బాలకృష్ణ, శ్రీనివాస్, అనీల్‌కుమార్, కిషన్, ఎల్లయ్య, సత్తయ్య, ఆంజనేయులు, గణేశ్, నర్సింగ్, భిక్షపతి, భానుచెందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

పాపన్నగౌడ్ ఆశయసాధనకు కృషి చేయాలి


నర్సాపూర్: పాపన్నగౌడ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘాల నాయకులు


రామాయంపేట(మెదక్): పట్టణంలో..


శివ్వంపేటలో..


నిజాంపేట(మెదక్): నస్కల్‌లో..


వెల్దుర్తిలో..

నర్సాపూర్: పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి గౌడ కులస్తులు ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్, పలు గ్రామాల గౌడ సంఘాల ప్రతినిధులు రమేశ్‌గౌడ్, రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నాగరాజుగౌడ్, ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం పాపన్నగౌడ్ వర్ధంతిని అధికారికంగా చేపట్టాలని ఆదేశించినా, నర్సాపూర్‌లోని ఆయా శాఖల అధికారులు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం గమనార్హం.

రామాయంపేట(మెదక్): పట్టణంలో నిర్వహించిన పాపన్నగౌడ్ వర్ధంతి కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐ విజయ సిద్దార్థ, గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనవాస్‌గౌడ్, ఇతర ప్రతినిధులు మధునాల స్వామిగౌడ్, యాదగిరిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. సర్వాయి పాపన్నగౌడ్ ఆశయసాధనకు కృషి చేయాలని అన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని నస్కల్‌లో నిర్వహించిన పాపన్నగౌడ్ వర్ధంతి కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు లింగంగౌడ్, ఎర్రాగౌడ్, లస్మాగౌడ్, వెంకటస్వామి, స్వామిగౌడ్, భానుగౌడ్, శంకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో నిర్వహించిన పాపన్నగౌడ్ వర్ధంతి కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమణగౌడ్ , గౌడ కులస్తులు, గౌడజన హక్కుల పోరాట సమితి జిల్లా ఇన్‌చార్జ్ కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, మండలంలో వివిధ గ్రామాలకు చెందిన గౌడ నేతలున్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం వెల్దుర్తిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పాపన్నగౌడ్ వర్ధంతి కార్యక్రమంలో వెంకట్ గౌడ్, ముత్తాగౌడ్, రమేశ్‌గౌడ్, అశోక్‌గౌడ్, మహేశ్‌గౌడ్, సురేశ్‌గౌడ్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.